మువ్వన్నెల రెపరెపలు

నెల్లూరు(బారకాసు): స్వాతంత్య్ర దినోత్సవాన్ని నగరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

- నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. నగరపాలక సంస్థలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందికి ప్రశంసపత్రాలను అందజేశారు. మేయర్ స్రవంతి, కమిషనర్ సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.
- మినీబైపాస్ రోడ్డులోని బీజేపీ జిల్లా కార్యాలయ ఆవరణలో జాతీయ పతకాన్ని ఎగురవేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి దయాకర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, నేతలు కర్నాటి ఆంజనేయరెడ్డి, మిడతల రమేష్, నరసింహనాయుడు, విజయ్‌కుమార్, శ్రీనివాసులు, ప్రవీణ్‌కుమార్, పరశురామ్ పాల్గొన్నారు.
- నగరంలోని చేనేత, జౌళి శాఖ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ శాఖ సంచాలకుడు వరప్రసాద్, చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షుడు బుధవరపు బాలాజీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోమా గోపాల్, అఖిల భారత పద్మశాలి సంఘ కేంద్ర కమిటీ సభ్యుడు రామనాథం రాజశేఖర్, జాతీయ చేనేత ఐక్యవేదిక సభ్యుడు దోనెపూడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.
- సుబేదారుపేట సమీపంలోని మెప్మా కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పీడీ రవీంద్ర, ఏఓ సుధాకర్, ఐబీ అంకయ్య, బీఎల్ సురేంద్ర, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, కాంతయ్య, హర్షిత, రుక్సానా తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (టౌన్): నగరంలోని డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ గిరి వైస్ ప్రిన్సిపల్ రమణరావు, అధ్యాపకుడు చెంచురామయ్య పాల్గొన్నారు.

- నగరంలోని ఓవెల్ విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. విద్యాసంస్థల చైర్మన్ వేణు, సీఈఓ ప్రమీల, జీఎం మహదేవన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాలు, డీజీఎం శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు రఫీ, రమణనాయుడు, స్కూల్ ఇన్‌చార్జి సుధీర్‌బాబు, ప్రైమరీ ఇన్‌చార్జి రమాదేవి, ఏజీఎం సునీల్ పాల్గొన్నారు.
- బాలాజీనగర్‌లోని నలంద ఇంగ్లిష్ మీడియం స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ మజహర్, డైరెక్టర్ వసీం, వైస్ ప్రిన్సిపల్ కిరణ్, ప్రిన్సిపల్ హేమలత పాల్గొన్నారు.
- మూలాపేటలోని రామయ్యబడిలో స్వాతంత్య్ర వేడుకలను జరిపారు.
- మాగుంట లేఅవుట్లోని విశ్వసాయి ఎస్సార్కే స్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.
- డీఈఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఈఓ రామారావు, సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి, ఏడీ గ్లోరి పాల్గొన్నారు.
- మాగుంట లేఅవుట్లోని విశ్వసాయి జూనియర్ కళాశాల ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. కళాశాల చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.
- హరనాథపురంలోని జెనెక్స్ విద్యాసంస్థల్లో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు వెంగళ్‌రెడ్డి, కొండల్‌రావు, ప్రిన్సిపల్స్ అనిల్‌కుమార్, ఏసురత్నం, శ్రీనివాస తేజ, ఉదయ్ పాల్గొన్నారు.
- పడారుపల్లిలోని విద్యానికేతన్ స్కూల్లో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. కరస్పాండెంట్ చంద్రమోహన్ పాల్గొన్నారు.


ఏపీజీబీ ఆధ్వర్యంలో..

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బరాజు, కార్యదర్శి స్వర్ణ రమేష్‌బాబు, కోశాధికారి జయదేవ్, అసోసియేషన్ వ్యవస్థాపకులు మేకల నరేంద్రరెడ్డి, ప్రసాద్, వాకర్స్ మాజీ గవర్నర్ రాఘవేంద్రశెట్టి, చింతల అమరేంద్రరెడ్డి, డాక్టర్ అంకిరెడ్డి, గోపీనాథ్, పొన్నం రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(బృందావనం): భక్తవత్సలనగర్‌లోని పింఛనర్ల భవనంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం హాజరయ్యారు. అనంతరం అసోసియేష న్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్సెమ్ గౌస్, ఎస్వీవీఎస్ మూర్తి, యూటీఎఫ్ రాష్ట్ర నేత బాబురెడ్డి, ఖాసిం, మస్తానయ్య, ఖాజారసూల్, గోపాల్, వెంకటస్వామి, హజరత్తయ్య, వేణు పాల్గొన్నారు.

- హరనాథపురం నాలుగో వీధిలోని పీపుల్స్ పార్క్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పార్క్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- వనంతోపు సెంటర్ సమీపంలోని జనహిత వాత్సల్య ఆశ్రమ పరిధిలో గల భారతీయ విద్యావికాస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యదర్శి సాంబశివరావు, న్యూరోఫిజీషియన్ శ్రీనివాసులురెడ్డి, అఖిల భారత జనజాగృతి సహ సంయోజక్, చెన్నై శ్యామ్‌కుమార్, హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్‌రావు, జీవీఆర్ కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్, సుధాకర్‌రావు, నగేష్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, తిరుపతయ్య, నవీన్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.
- నగరంలోని 42వ డివిజన్ గంజిఖానా మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ కరిముల్లా, జాహిద్, జావీద్, ఖాసింబాబు, గౌస్‌అహ్మద్, ఘోరీ అహ్మద్, తన్వీర్, సాదిఖ్‌లారా, అనస్ తదితరులు పాల్గొన్నారు.
- నగరంలోని రంగనాథస్వామి దేవస్థాన పడమటి రాజగోపురం వద్ద పెన్నా తీరాన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈఓలు అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి, ఉషా, దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, సభ్యులు పద్మజ, వేలూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.
- రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త రత్నం జయరామ్, ఈఓ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.
- ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలోని రోటరీ క్లబ్ నెల్లూరు ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ కొండా శేఖర్‌రెడ్డి, మధుసూదన్‌రావు, నరేష్‌రెడ్డి, సమీవుల్లా, ఉదయభాస్కర్‌రావు, నరసింహారావు పాల్గొన్నారు.
- పడారుపల్లి దివ్యాంగుల కాలనీలోని ఆచార్య పీసీరెడ్డి సమాజ మందిర ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో క్రాంతి మహిళామండలి అధ్యక్షురాలు గుమ్మడి వెంకటలక్ష్మి, పాములూరు సుధాకర్‌రెడ్డి, మేకల మధుసూదన్ యాదవ్, గుమ్మడి రాజగోపాలరెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ: కనుపర్తిపాడులోని వీపీఆర్ విద్యలో నిర్వహించిన కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, విజయ్‌రెడ్డి, ముంగమూరు చైతన్య, అడపాల శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

- మినీబైపాస్ రోడ్డులోని పూలే విగ్రహ సమీపంలో గల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ నెల్లూరు రీజియన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ మోహన్‌రెడ్డి, చీఫ్ మేనేజర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.
- వెంకటేశ్వరపురంలోని విజయ డెయిరీలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఎండీ కృష్ణమోహన్ పాల్గొన్నారు.
- నగరంలోని ప్రగతి మహావిద్యాలయలో నిర్వహించిన కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పాఠశాల నిర్వాహకురాలు ప్రత్యూషరెడ్డి కార్పొరేటర్ మురహరి పాల్గొన్నారు.
- కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో స్వాతంత్య్ర దినోత్సవం, కళాశాల వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. కళాశాల చైర్మన్ శ్రీనాథ్‌రెడ్డి, ప్రిన్సిపల్ రమేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వీరేంద్రరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ జడ్సన్ పాల్గొన్నారు.

నెల్లూరు (లీగల్): జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): విద్యుత్ భవన్‌లోని కన్‌స్ట్రక్షన్స్ విభాగంలో జాతీయ పతాకాన్ని ఈఈ శ్రీధర్‌రెడ్డి ఎగురవేశారు. అనంతరం పలువురికి అవార్డులను అందజేశారు.

- వెంకటేశ్వరపురం, కిసాన్‌నగర్ సెక్షన్ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఏఈలు కృష్ణవేణి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.
- గాంధీబొమ్మ సెంటర్‌లోని డీసీసీబీలో నిర్వహించిన కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం బాబు, జనరల్ మేనేజర్ సరిత పాల్గొన్నారు.
- స్టోన్‌హౌస్‌పేటలోని డీసీఎమ్మెస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని బీఎం వెంకటస్వామి ఎగురవేశారు.
- ఇందిరాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి, నేతలు బాలసుధాకర్, ఉడతా వెంకట్రావ్ పాల్గొన్నారు.
- వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడ్ని ఎస్పీడీసీఎల్ ఎస్ఈ విజయన్, ఈఈలు శ్రీధర్, సోమశేఖర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.
- నగరంలోని నారాయణ వైద్య కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శివకుమార్, హరీష్, అజయ్‌రెజినాల్డ్, శివకుమార్, వనజకుమారి, రామారావు పాల్గొన్నారు.
- నగరంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో గల ఎమ్మెస్సార్ స్పాస్టిక్స్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రవిప్రకాష్, సురేష్‌జైన్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.
- వేదాయపాళెంలోని లిల్లీ లిటిల్‌ఫ్లవర్ స్కూల్లో జాతీయ పతాకాన్ని కరస్పాండెంట్ కృష్ణచైతన్య ఎగురవేశారు.
- వెంకటేశ్వరపురంలోని శ్రీవాణి ఇంగ్లిష్ మీడియం స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ విజయ్ పాల్గొన్నారు.


నగరపాలక సంస్థ కార్యాలయంలో..


విద్యానికేతన్ స్కూల్లో..


డీకేడబ్ల్యూ కళాశాలలో..


డీఈఓ కార్యాలయంలో..


ఓవెల్ కళాశాలలో..


వివేకానంద వాకర్స్ ఆధ్వర్యంలో..


భారతీయ విద్యావికాస్ స్కూల్లో..


వెంకటేశ్వరపురంలోని సెక్షన్ కార్యాలయంలో..

నిత్యావసర సరుకుల అందజేత

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని నిర్మల హృదయ వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులను స్మైల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. ట్రెజరర్ సత్యనారాయణ, అధ్యక్షుడు సోము భక్తవత్సలరెడ్డి, కార్యదర్శి ఖమ్రుద్దీన్, డిస్ట్రిక్ట్ గవర్నర్ పలగాటి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

నెల్లూరుల (టౌన్): విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవకోటేశ్వరరావు కోరారు. ఈ మేరకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి వినతిపత్రాన్ని గురువారం అందజేశారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శేషు, చలపతిశర్మ, నేతలు మురళీధర్‌రావు, నాగిరెడ్డి, ఖాజావలీ, సురేంద్రబాబు, దయాకర్‌రావు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నెల్లూరు (టౌన్): కోల్‌కతాలో వైద్యురాలిపై లైంగిక దాడికి పాల్పడి హతమార్చిన ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని రైతు కూలీ సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి సునీత, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి కొండమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు గాంధీబొమ్మ సెంటర్‌లో నిరసనను గురువారం చేపట్టారు. నేతలు ముత్యం, భానుమతి, ప్రగతిశీల ప్రజా వేదిక నేతలు శరవణన్, పీడీఎస్‌ఓ నేతలు మనోజ్, పవన్, ఐన్‌స్టీన్ విశ్వ, సంతోష్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

పొదలకూరు : మండలంలోని ఇనుకుర్తి జెడ్పీ హైస్కూల్లో క్రీడా వస్తువులను దాతలు అట్లా ప్రభాకర్‌రెడ్డి, దుగ్గిశెట్టి సూర్యనారాయణ విద్యార్థులకు గురువారం అందించారు. వైస్ చైర్మన్ బి.సుమతి, ఉపాధ్యాయులు బి.పెంచలరెడ్డి, చిన్నయ్య, గ్రామపెద్ద అక్కెం కోటారెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

గుర్తుతెలియని వ్యక్తి మృతి



నెల్లూరు(క్రైమ్): ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని ఫ్లైఓవర్ కింద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. మృతుడు 35 నుంచి 40 ఏళ్లలోపు వయస్సు కలిగి.. సిమెంట్ రంగు టీషర్ట్, బ్లూ రంగు లోయర్‌ను ధరించి ఉన్నారు. మృతుడి ఎడమ ఛాతిపై కుమారి అనే పచ్చబొట్టు ఉంది. మృతదేహాన్ని గమనించిన స్థానికులు నవాబుపేట పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోలీసులు పరిశీలించారు. అనంతరం జీజీహెచ్ మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు తమను సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ అన్వర్‌బాషా కోరారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): వెంకటేశ్వరపురంలోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలను మార్పు కోసం మనం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముజీర్ అందజేశారు. పాఠశాలలో గురువారం నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు జ్యోతిర్మయి, తబస్సుమ్, హనీఫాకు వీటిని ముజీర్, కార్పొరేటర్ సఫియా పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

అన్యాయాన్ని ప్రశ్నించడం నేరమా..?

- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు సిటీ: రాష్ట్ర ప్రజలకు ఇంకా స్వాతంత్య్రం రాలేదని.. పేద దళిత కుటుంబం తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించడం నేరమానని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. డైకస్‌రోడ్డులోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ఇంకా స్వాతంత్య్రం రాలేదని, ఇక్కడ జరుగుతున్న నేరాలు, ఘోరాలే దీనికి నిదర్శనమని చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని అనికేపల్లి పంచాయతీ కాశీనగరంలో గిరిజనులు సుభాషిణి, మల్లికార్జున కుటుంబం చెరువు ఒడ్డున ఒకటిన్నర ఎకరాల్లో సాగు చేసుకుంటున్నారని, ఈ తరుణంలో టీడీపీ నేతలు ఆ భూమిలో గ్రావెల్‌ను తవ్వుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై వారు కాళ్లు పట్టుకొని ప్రాధేయపడినా కనికరం చూపలేదని మండిపడ్డారు. తమకు జరిగిన అన్యాయాన్ని బాధితులు ప్రశ్నిస్తే, వారిని అరెస్ట్ చేయాలని సోమిరెడ్డి ఆదేశించారని ఆరోపించారు. వారిని వెంకటాచలం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారని, అయితే స్థానిక గిరిజన నేతలు, మీడియా అక్కడికి వెళ్లడంతో రచ్చవుతుందనే ఉద్దేశంతో సంతకాలు పెట్టించుకొని పంపారన్నారు. బాధితురాలి తల్లిని తీసుకెళ్లి తమ పొలంలో మట్టిని తవ్వలేదని చెప్పించేందుకు యత్నించారని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రజలు, దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని చెప్పారు. సోమిరెడ్డికి ప్రజలు అవకాశమిచ్చింది ఇందుకేనానని ప్రశ్నించారు. ఇప్పటికైనా వ్యవహార శైలిని మార్చుకోకపోతే భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కలెక్టర్, ఎస్పీ జోక్యం చేసుకొని దళితులకు న్యాయం చేయాలని కోరారు.


దళిత కుటుంబంతో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

సేవకు పురస్కారాలు

స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన పలువురికి ప్రశంసపత్రాలను నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంత్రి నారాయణ గురువారం అందజేశారు.


ప్రశంసపత్రం అందుకుంటున్న ఇన్‌స్పెక్టర్ రామారావు


భరణికుమార్, జూనియర్ అసిస్టెంట్
వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్
హైమావతి, జేడీఎం


శోభారాణి
గురునాథం
శ్రీహరి
ప్రవీణ
హరికృష్ణ, ఆర్ఎస్సై
అషర్, ఎలక్షన్ డీటీ
కొండలరావు
రామ్మోహన్, ఏఓ


నాగయ్య, హెడ్ కానిస్టేబుల్
అశోక్‌వర్ధన్, డీటీ, కలెక్టరేట్
సతీష్, డీటీ, కలెక్టరేట్
వేణుగోపాల్, డీటీ, కలెక్టరేట్
బాలమురళీకృష్ణ, ఎమ్వీఐ
గోపీనాయక్, ఎమ్వీఐ
అరుణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్
పవన్‌కుమార్, వైద్యుడు, సెంట్రల్ జైలు


రామ్మోహన్, డీటీ, కలెక్టరేట్
హజరత్, డీటీ, కలెక్టర్ బంగ్లా
సంపత్‌కుమార్, ఎస్ఈ
చెన్నుడు, డిప్యూటీ కమిషనర్
చంద్రయ్య, ఈఈ
శరత్, కమాండ్ కంట్రోల్ ఇన్‌చార్జి
హరీష్, కమిషనర్ సీసీ
చైతన్య, ఎంహెచ్ఓ